విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

బుధవారం 31 జనవరి 2024 8 పేజీలు

మాగుంట ముద్దు - చెవిరెడ్డి వద్దు

- చెవిరెడ్డికి ఎంపీ టిక్కెట్టు ఇస్తే పోటీకి దూరమంటున్న బాలినేని
- ఎంపీ అభ్యర్థిపై కొనసాగుతున్న ఉత్కంఠ
- తెరపైకి రోజుకో పేరు
- మాగుంటకోసం అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్న బాలినేని
- కొలిక్కిరాని గిద్దలూరు, మార్కాపురం
- మళ్లీ తాడేపల్లి చుట్టూ బాలినేని ప్రదక్షణలు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : వైసీపీలో ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి ఎంపిక ఆ పార్టీకి తలనొప్పిగా మారింది. మాగుంటకు వైసీపీ చెక్ పెట్టిన నేపథ్యంలో ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేరు బలంగా వినిపిస్తుంది. ఆయనతో పాటు ఆర్‌కె రోజా, సత్యనారాయణరెడ్డితో పాటు బీసీ, కాపు సామాజిక వర్గాలకు అవకాశం కల్పిస్తే బుర్ర మధుసూదన్ యాదవ్, మద్దిశెట్టి వేణుగోపాల్ పేర్లు కూడా తెరమీదకు వస్తున్నాయి. ఎంపీ అభ్యర్థి ఎంపికలో వైసీపీ మల్లగుల్లాలు పడుతుంది. మాజీ మంత్రి బాలినేని మాత్రం ఒంగోలు నుంచి మరోసారి ఎంపీగా మాగుంట శ్రీనివాసరెడ్డికే అవకాశం కల్పించాలని అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్నారు. మాగుంట అయితే వైసీపీ విజయానికి ఢోకా లేదని విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకెల్లారు. గతంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు సమాచారం. వైసీపీ మాత్రం మాగుంటకు అవకాశం కల్పించేందుకు సిద్ధంగా లేదు. ఈ నేపథ్యంలో ఒంగోలు ఎంపీ అభ్యర్థి ఎంపిక వైసీపీకి తలనొప్పిగా మారింది. మాగుంటను కాదంటే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని బరిలో దించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడు మిగతా 2 లో ...

అభ్యర్థుల ప్రకటనల్లో జాప్యం

- ఆందోళన చెందుతున్న కేడర్
- ఆశావాహులు తెర మీదకు
- సతమతమవుతున్న కార్యకర్తలు

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రకటనలో వైసీపీ టీడీపీ ఆలస్యంతో పార్టీ కేడర్ ఆందోళన చెందుతున్నారు. వైసీపీ అదిష్టానం ఇప్పటి వరకు ప్రకటించిన నాలుగు జాబితాల్లో జిల్లాలో మూడు స్థానాల్లో ఇంచార్జీలను ప్రకటించారు. మరో మూడు స్థానాలు ప్రకటించలేదు. మరోవైపు ప్రకటించిన నియోజక వర్గాల్లో పార్టీ ద్వితీయశ్రేణి నాయకులు అసంతృప్తితో పార్టీ అధిష్టానంపై తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తూ పార్టీని సైతం వీడేందుకు సిద్ధమవుతున్నారు. మరోవైపు చివర్లో ఇంచార్జిలు మార్పు ఉంటుందని తమ నాయకుడికే తిరిగి మళ్లీ కేటాయిస్తారని లెక్కలేసుకుంటున్నారు. నియోజకవర్గ ఇంచార్జీల ప్రకటన ఆలస్యం అయ్యేకొద్ది పార్టీ నేతలతో పాటు కార్యకర్తలు ఆందోళనకు గురువుతున్నారు.

– వైసీపీ విడుదల చేసిన నాలుగు జాబితాల్లో రేపల్లె, అద్దంకి, వేమూరు నియోజకవర్గాల ఇంచార్జీలను మార్పు చేసింది. రేపల్లెలో రాజ్యసభ సభ్యులు సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితుడైన మోపిదేవి వెంకటరమణను తప్పించి డాక్టర్ ఈవూరి గణేష్‌ను నియ మించారు. అద్దంకిలో బాచిన కృష్ణచైతన్యను తప్పించి పానెం హనిమిరెడ్డిని నియమించారు. వేమూరులో మంత్రి మేరుగ నాగార్జునను తప్పంచి వరికూటి అశోక్‌బాబును నియమించారు. పర్చూరు ఇంచార్జీగా ఉన్న ఆమంచి కృష్ణమోహన్ చీరాల నుంచే పోటీ చేసేందుకు సుముఖంగా ఉన్నారని ఇప్పటికే చీరాలలోని తన అనుచరగణంతో భేటీలు సైతం నిర్వహిస్తున్నారు.బాపట్లలో రెండుసార్లు సిట్టింగ్ ఎమ్మెల్యే కోన రఘుపతికే సామాజికవర్గం ప్రాతిపదికన మరోసారి టికెట్ కేటాయించే అవకాశం ఉంది. అయినప్పటికీ బాపట్ల సీటు రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించాలని ఆ సామాజికవర్గ నేతలు తాడేపల్లి చుట్టూ ప్రదక్షణలు చేస్తూనే ఉన్నారు. జిల్లాలో ఉన్న ఆరు నియోకవర్గాల్లో ఏ నియోజకవర్గంలో కూడా వైసీపీ తరుపున ఒకే నాయకుడు పోటీలో ఉంటాడు అనే పరిస్థితి కనిపించటం లేదు. వైసీపీ తరుపున ఆశావాహాలు, రెబల్స్ పోటీలో ఉండే అవకాశం లేకపోలేదు.

– టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఇప్పటి వరకూ అభ్యర్థుల లిస్టు విడుదల చేయలేదు. మరోవైపు జనసేనతో పొత్తులో భాగంగా ఆయా నియోజకవర్గాల్లో మిగతా 2 లో ...

టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద భారీగా నగదు పట్టివేత 2 లో..

నోడల్ అధికారులు సమర్థవంతంగా పనిచేయాలి 2 లో..

ఏసీబీకి చిక్కిన జిల్లా మలేరియా అధికారి

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : లక్షా నలభై వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు జిల్లా మలేరియా అధికారి అడ్డంగా దొరికిపోయిన సంఘటన మంగళవారం ఒంగోలు నగరంలో చోటు చేసుకుంది. అవినీతి నివేదన శాఖ అధికారులు జిల్లా మలేరియా అధికారి జ్ఞాన శ్రీ, అసిస్టెంట్ మలేరియా అధికారి సీనయ్యలను అదుపులోకి తీసుకున్నారు. ఏసీబీ డిఎస్పి శ్రీనివాసులు తెలిపిన వివరాల మేరకు దోర్నాల మిగతా 2 లో ...

- రూ. 1,40,000 లంచం తీసుకుంటుండగా దాడి
- లంచం అడిగితే సమాచారం ఇవ్వండి
- ఏసీబీ డీఎస్పీ వి.శ్రీనివాసులు

ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం

నారా భువనేశ్వరి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని టీడీపీ అధినేత మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక మనోవేదనకు గురై మరణించిన వారి కుటుంబాలను రాష్ట్ర వ్యాప్తంగా నిజం గెలవాలి పేరుతో బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు భువనేశ్వరి మంగళ టవారం మధ్యాహ్నం చెరుకుపల్లి వచ్చారు. స్థానిక విద్యానగర్లో నివాసముంటున్న కోట వెంకటేశ్వ రరావు చంద్రబాబు అక్రమ అరెస్టుకు గుండెపోటుతో మరణించారు. భువనేశ్వరి వారి ఇంటికి వెళ్లి మృతుని భార్యను కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని పార్టీ అన్ని విధాల మీకు అండగా ఉంటామని మాటిచ్చారు. అనంతరం మృతుని కుటుంబానికి మూడు లక్షల రూపాయలు చెక్కును భార్య విజయలక్ష్మికి అందించారు. తొలుత గ్రామంలోకి వచ్చిన ఆమెకు పార్టీ నాయ కులు కార్యకర్తలు స్థానిక ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ మిగతా 2 లో ...

అశ్రునయనాలతో...

కీ॥శే॥ శ్రీ శిద్దా వెంకట సుబ్బారావు గారు
మరణం : 29-01-2024

మంచికి మారుపేరు, సహనశీలి, మానవత్వం, మూర్తీభవించిన మహోన్నత వ్యక్తిగా చిరునవ్వుల పలకరింపులతో అందరి హృదయాలలో సుస్థిర స్థానం పొందిమాకు ఆదర్శంగా నిలిచిన మీరు మా నుండి దూరమైన మీ మధురస్మృతులు ప్రతిక్షణం మా మదిలో మెదులుతూనే ఉంటాయి. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని ప్రార్థిస్తూ...

సోదరులు :
శిద్దా వెంకటేశ్వరరావు, శిద్దా వెంకట క్రిష్టారావు, శిద్దా పాండురంగారావు, శిద్దా నాగేశ్వరరావు, శిద్దా రాఘవరావు, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు
రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు

శ్రీ వాసవి గ్రానైట్స్ - చీమకుర్తి

అండగా ఉంటాం

(మొదటిపేజీ తరువాయి)

తదితరులు స్వాగతం పలికారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం అక్కడికి చేరుకున్న మహిళల వద్దకు చేరుకొని అందరిని ఆప్యాయంగా పలకరించారు. ఆమె తిరిగి వెళుతున్న సమయంలో మహిళలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మండల పార్టీ అధ్యక్షులు రామకృష్ణ, పూషడపు కుమారస్వామి, దివి రాంబాబు,ఎం.ఆర్.కె మూర్తి, కందుల వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు నాగుల పున్నారావు,సొంటి కోటయ్య, పేరం శంకర్ బాబు,దివి శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కుటుంబాలకు అండగా ఉంటాం

పర్చూరులో.. టీడీపీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు భార్య భువనేశ్వరి అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ నేపథ్యంలో కలత చెంది మృతిచెందిన కుటుంబాలను ధైర్యం కల్పించేందుకు నిజం గెలవాలి కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా మంగళవారం మండలంలోని చిననందిపాడుకు చెందిన ముప్పా సింగరావు మృతిచెందగా... వారి కుటుంబాన్ని నారా భువనేశ్వరి సందర్శించి ఓదార్చారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు రూ.3 లక్షల ఆర్థిక సహకారం అందించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సింగరావు చిత్రపటానికి నివాళు లర్పించారు. దీనికి ముందు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, నాయకులు, మహిళలు భువనేశ్వరికి ఘనంగా స్వాగతం పలికారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. వీరివెంట ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మాగుంట ముద్దు చెవిరెడ్డి వద్దు

(మొదటిపేజీ తరువాయి)

జగన్మోహన్‌రెడ్డి వ్యాపారాల్లో చెవిరెడ్డి కూడా కొద్దో గొప్పో వాటాలు ఉన్నట్లు తెలుస్తుంది. చెవిరెడ్డిని బరిలో దించాలన్న ఆలోచనలో వైసీపీ అధిష్ఠానం ఉంది. ఈ నేపథ్యంలో చెవిరెడ్డిని బాలినేని వ్యతిరేకిస్తున్నారు. మాగుంటే ముద్దు చెవిరెడ్డి వద్దంటూ బాలినేని బహిరంగంగానే తన సన్నిహితులతో అంటున్నాడు. వైసీపీ అధిష్ఠానం చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని బరిలో దించితే తాను ఒంగోలు నుంచి కూడా పోటీ చేయబోని ఈ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంటానని విజయసాయిరెడ్డి సజ్జల రామ కృష్ణారెడ్డికి తేల్చి చెప్పినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. మాగుంట విషయంపై గత రెండు రోజుల నుంచి బాలినేని తాడేపల్లి చుట్టు తిరుగుతున్నారు. సోమవారం ముఖ్యమంత్రిని కలిసే ప్రయత్నం బాలినేని చేసినప్పటికీ అపాయింట్‌మెంట్ లేకపోవడంతో వెనుతిరిగారు. నేడో రేపో మరోసారి సీఎంను కలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. జిల్లాలో అసెంబ్లీ నియోజకవర్గాల్లో గిద్దలూరు, మార్కాపురం మినహాయిస్తే మిగిలిన నియోజకవర్గాల్లో అభ్యర్థుల ఎంపిక ఖరారైంది. పెండింగ్‌లో ఉన్న ఒంగోలు ఎంపీ, మార్కాపురం, గిద్దలూరు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు జరుగుతుంది. గిద్దలూరులో మాత్రం తనకు మరోసారి అవకాశం కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే అన్నా రాంబాబు గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నారు. మరికొంతమంది అన్నా రాంబాబును వ్యతిరేకిస్తూ స్థానికులకే అవకాశం కల్పించాలని నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో ఒక వర్గం ఆందోళన చేస్తుంది. ఇక మార్కాపురం నుంచి నాగార్జునరెడ్డి టిక్కెట్టు ఆశిస్తున్నప్పటికీ అధిష్ఠానం ఆలోచన మరో రకంగా ఉంది. నాగార్జునరెడ్డిని గిద్దలూరుకు పంపించి గిద్దలూరు అన్నా రాంబాబును మార్కాపురం నుంచి బరిలో దించే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. అయితే గత రెండు మూడు రోజులుగా ఆయా నియోజకవర్గాల్లో జరుగుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో కొత్తవారికి అవకాశం కల్పించే ఆలోచనలో అధిష్ఠానం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద భారీగా నగదు పట్టివేత

విశాలాంధ్ర- టంగుటూరు: స్థానిక టంగుటూరులోని టోల్‌ప్లాజా వద్ద మంగళవారం మధ్యహ్నము సమయములో తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఇన్నోవా కారులో సుమారు కోటిరూపాయలు నగదును పోలీసులు పట్టుకున్నారు. అంత భారీమొత్తంలో నగదు పట్టుబడటంతో టంగుటూరులో కోటి రూపాయాలు పైనే నగదు పట్టుబడిందని వార్తా దావానంలా వ్యాపించింది. కానీ పోలీసులు నిందుతుల వివరాలు వెల్లడించలేదు, మీడియాకు సమాచారం నిరాకరించారు, సింగరాయకొండ సిఐ డి.రంగనాద్ మరియు టంగుటూరు సిబ్బంది పాల్గొన్నారని సమాచారం. ఈ విషయమై సిఐ ను సంప్రదించగా చెన్నై నుండి గుంటూరు వెళు న్న ఇన్నోవా కారును తనిఖీ చేయగా కోటి రూపాయలు నగదు పట్టుకున్నామని, నిందుతుల వివరాలు వెల్లడిచేయలేము మాకు పై నుండి ఏవిధమైన ఉత్తర్వులు లేవని, నగదును ఇన్‌కంట్యాక్సు వారికి అప్పచెపుతామని తెలిపారు. అయితే పట్టుబడిన నిందుతుల వివరాలు, నగదు, వాహన సమాచారం మీడియాకు పోలీసులు వెల్లడిచేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది.

నోడల్ అధికారులు సమర్థవంతంగా పనిచేయాలి

- రాష్ట్ర ఎన్నికల కమిషన్ అదనపు సీఈఓ సి.హరేంద్రనాథ్

విశాలాంధ్ర - బాపట్ల : సాధారణ ఎన్నికల్లో సమస్యలు ఉత్పన్నం గాకుండా నోడల్ అధికారులు సమర్థంగా పని చేయాల్సి ఉందని ఏపీ ఎన్నికల కమిషన్ అదనపు సీఈఓ, ఈవీఎంల రాష్ట్ర నోడల్ ఆఫీసర్ సి.హరేంద్రనాథ్ తెలిపారు.ఎన్నికల నిర్వహణపై జిల్లా స్థాయి నోడల్ అధికారుల శిక్షణా కార్యక్రమం మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో జరిగింది. అనంతరం ఈవీఎం గోదాముల భద్రత,సిసి కెమెరాల పనితీరు,సంబంధిత దస్త్రాల నిర్వహణను జిల్లా కలెక్టర్‌తో కలిసి ఆయన పరిశీలించారు.ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై నోడల్ అధికారులకు పూర్తి అవగాహన ఉండాలని ఈవీఎంల రాష్ట్ర నోడల్ ఆఫీసర్ చెప్పారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కాగా అమలు చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిన నాటి నుండి అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.ఈవీఎంల నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఎన్నికల నాటికి ఈవీఎం యంత్రాలతో పాటు ఎన్నికల సామగ్రి సంసిద్ధం చేసుకోవాలన్నారు. ఎన్నికల విధి నిర్వహణపై అధికారులకిచ్చే శిక్షణలలో లోపం ఉండరాదన్నారు. సివిజల్,సువిధ,ఎన్ కోర్ వెబ్ సైట్ల నిర్వహణపై అప్రమత్తత అవసరమన్నారు.హోమ్ ఓటింగ్ విధానం నూతనంగా అమల్లోకి రానుందన్నారు.నూతన విధానం అమలుపై జాగ్రత్త వహించాలని,ఓటర్లకు స్పష్టంగా అవగాహన కల్పించాలన్నారు.ఎన్నికల నిర్వహణలో తప్పులు జరిగితే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా స్పష్టం చేశారు.ఎన్నికల కంట్రోల్ రూమ్, వెబ్ సైట్ల నిర్వహణపై అవగాహన ఉండాలన్నారు.ఎన్నికల సామగ్రి సేకరణ, కొనుగోలుపై ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు.ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు పక్కాగా అమలుచేసే విధానంపై అధికారులు అవగాహన పొందాలన్నారు.శిక్షణలతో నైపుణ్యం సాధించాలన్నారు.ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే వాతావరణం కల్పించే బాధ్యత అధికారులపై ఉందన్నారు.ఓటు వినియోగంపై విస్తృత ప్రచారం చేయాలన్నారు.ఎన్నికలు సజావుగా సాగడానికి 16 మంది నోడల్ అధికారులుగా నియమించామన్నారు.మీ బాధ్యతలు సమర్థంగా నిర్వర్తించాలన్నారు.పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు అధికారులు సహకరించాలన్నారు. బాధ్యతతో పనిచేసినప్పుడే అధికారులకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు.ఎన్ఐసి అనుసంధానంతో ఎప్పటికప్పుడు భారత ఎన్నికల సంఘం నుంచి వివరాలు లభిస్తాయన్నారు.వీటి ఆధారంగా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాల్సి ఉందన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ పి.మహేష్,జిల్లా రెవిన్యూ అధికారి పి.వెంకటరమణ, ఆర్‌డిఓ జి.రవీందర్, డ్వామా బి.అర్జున్ రావు,కలెక్టరేట్ ఏవో కె.గోపికృష్ణ పాల్గొన్నారు.

ఏసీబీ వలలో జిల్లా మలేరియా అధికారి

(మొదటిపేజీ తరువాయి)

మండలంలో మల్టీపర్పస్ హెల్త్ సూపర్వైజర్ గా ఇజ్రాయిల్ విధులు నిర్వహిస్తున్నాడు. ఇజ్రాయిల్‌కు 2015, 2021కి సంబంధించి 16 లక్షల 80 వేల రూపాయలు అరియర్స్ రావాల్సి ఉంది. అయితే పై అధికారులు బిల్లులు చేయకపోవడంతో న్యాయస్థానం ఆశ్రయించడం జరిగింది. న్యాయస్థానం ఇచ్చిన తీర్పు మేరకు రీజనల్ డైరెక్టర్ జిల్లా మలేరియా అధికారి జ్ఞానశ్రీకి మిమ్ముల్ని ఇవ్వడం జరిగింది. అధికారి ఇజ్రాయిల్‌ను పిలిచి బిల్లులు చేస్తాను 25% లంచం ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. ముందుగా బిల్లులు చేస్తాను బిల్లులు పాస్ అయిన తర్వాత తనకు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 10వ తేదీన ఇజ్రాయిల్‌కి రావలసిన అరియర్ నగదు బ్యాంకులో జమ చేయడం జరిగింది. జిల్లా అధికారి ఈ నెల 24వ తేదీన ఇజ్రాయిల్ పిలిచి వర్మ గ్రాండ్ హోటల్ వద్దకు రావాలని అతనితోపాటు అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ కూడా తీసుకు రావడంతో వారు మీటింగ్ ఏర్పాటు చేసుకున్నారు. అందులో తనకు నాలుగు లక్షలు ఇవ్వాలని జిల్లా అధికారి ఇజ్రాయిల్ ను డిమాండ్ చేశారు. చివరకు లక్షా నలభై వేలు ఇచ్చే విధంగా ఒప్పందం చేసుకున్నారు. లంచం ఇవ్వడం ఇష్టం లేని ఇజ్రాయిల్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఏసీబీ అధికారులు కేసు బుక్ చేయడం జరిగింది. మంగళవారం లంచం డబ్బులు తీసుకునేందుకు జిల్లా మలేరియా అధికారి జ్ఞాన శ్రీ వైపు నుండి అసిస్టెంట్ మలేరియా అధికారి సీనయ్య కలెక్టరేట్ వద్ద గల సూపర్ మార్కెట్ వరకు రా వద్దకు రావడం జరిగింది. ఇజ్రాయిల్ అసిస్టెంట్ మల్లయ్య అధికారికి డబ్బులు ఇవ్వగా వలపని ఏసీబీ అధికారులు సీనయ్యని పట్టుకొని అదుపులోకి తీసుకోవడం జరిగింది. అతని వాంగ్మూలం ప్రకారం జిల్లా అధికారి జ్ఞాన శ్రీ కూడా అదుపులోకి తీసుకోవడం జరిగింది. వీరి ఇరువురిని బుధవారం నెల్లూరు ఏసీబీ కోర్టులో హాజరుపరచడం జరుగుతుందని డిఎస్పి తెలిపారు. ఏ ప్రభుత్వ శాఖలైనా లంచం అడిగితే తమకు సమాచారం ఇవ్వాలని డి.ఎస్.పి ప్రజలు ఉద్దేశించి సూచించారు. ఈ దాడిలో సిఐలు అపర్ణ, శేషు సిబ్బంది పాల్గొన్నారు.

అభ్యర్థుల ప్రకటనలో జాప్యం

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటన చేయటం కొసమెరుపు. తమకే టికెట్ కేటాయిస్తారు మేము పోటీలో నిలబడుతున్నామని జనసేన నేతలు సైతం బహిరంగంగా ప్రకటనలు చేస్తున్నారు. చీరాలలో ఏకంగా జనసేన నాయకుడు ఆమంచి స్వాములు పాదయాత్ర కూడా చేసి జిల్లాలో ప్రధానంగా గత ఎన్నికల్లో ఆరు నియోజకవర్గాలు ఉండగా నాలుగు నియోజకవర్గాలైన అద్దంకి,పర్చూరు, చీరాల, రేపల్లెలో టీడీపీ గెలుపొందింది. చీరాల ఎమ్మెల్యేగా గెలిచిన కరణం బలరాంకృష్ణమూర్తి టీడీపీని వీడి వైసీపీ గూటికి చేరారు. ప్రస్తుతం చీరాలలో టీడీపీ, జనసేన నాయకులు టికెట్ మాకు అంటే మాకు అంటూ లెక్కలేసుకుంటున్నారు. అద్దంకి, రేపల్లె, పర్చూరు నియోజకవర్గాల్లో టీడీపీ తరుపున ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యేలు తప్ప మరోకరు సీటు కేటాయించే అవకాశం లేదు. వేమూరు నియోజకవర్గంలో మాజీమంత్రి గత ఎన్నికల్లో ఓటమి చెందిన నక్కా ఆనందబాబుకు టికెట్ కేటాయిస్తారు. ఇదిలా ఉండగా బాపట్ల జిల్లా కేంద్ర బాపట్ల నియోజకవర్గంలో గత ఎన్నికల్లో పోటీ చేసిన అన్నం సతీష్ పార్టీని వీడటంతో అప్పటి నుంచి పార్టీ బాధ్యతలు చేపట్టిన వేగేశన నరేంద్రవర్మ ఐదేళ్లుగా పార్టీ కార్యక్రమాలు చేపడుతున్నారు. దీంతో బాపట్లలో కూడా వేగేశనకే అవకాశాలు ఎక్కువ. అయితే బాపట్ల, చీరాలలో మాత్రం జనసేన నాయకులు కొంత హడావుడి మాత్రం చేస్తున్నారు. టీడీపీని వీడిన మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారని భోగోట్టా. గత ఎన్నికల్లో టీడీపీ అధినేత బాపట్ల సీటు విషయంలో ఆఖరి వరకు ఏటూ తెల్చకుండా నాన్చటంతో అప్పటికే కొంతమంది పార్టీని సైతం వీడిన సందర్భాలు ఉన్నాయి. దీంతో ఎన్నికలపై ఆ ప్రభావం స్పష్టంగా కనిపించింది. ఈ సారి బాపట్ల సీటు విషయంలో అధినేత అలస్యం చేయకుండా ముందే మేల్కోవాల్సిన అవశ్యకత ఉంది. ఏదేమైనా వైసీపీ టీడీపీ అధినాయకులు త్వరతిగతిన టికెట్లు కేటాయించే పార్టీ కేడర్, కార్యకర్తల్లో ఉన్న అనుమానాలను అపోహలు వీడి పార్టీ ప్రచారాలు ముమ్మరం చేసే అవకాశం ఉంది.

ఘనంగా ఎంపీటీసీ స్వామి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-హనుమంతుని పాడు : మండల పరిధిలోని నందనవనం గ్రామంలో సోమవారం రాత్రి నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైసీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు కలిసి ముందుగా కేక్ కటింగ్ నిర్వహించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీర రామాపురం సర్పంచ్ ఆళ్ల శివ నారాయణ,కొండారెడ్డిపల్లి సర్పంచ్,చిన్న ముప్పాళ్లపాడు సర్పంచ్ లింగేశ్వరరావు, దాసళ్లపల్లి సర్పంచ్ వెంకట రమణ,కొండారెడ్డిపల్లి ఎంపీటీసీ రుద్రపాటి రాజు, మరియు వైసీపీ నాయకులు, నారాయణ,వెంకటేశ్వరరెడ్డి, నరసింహారావు, ప్రకాశం, గోపి, కోటయ్య, శివ, దానయ్య, కాంతారావు, చంద్ర, చక్రి, పాపారావు,మరియు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ విగ్రహానికి ఘన నివాళులు

విశాలాంధ్ర-పామూరు : జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం టిడిపి శ్రేణులు ఘన నివాళులర్పించారు. స్థానిక నెల్లూరు రోడ్డులో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. మండల టీడీపీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరి, ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి అదుసుమల్లి ప్రభాకర్ చౌదరి, టిడిపి జిల్లా నాయకులు సయ్యద్ అమీర్ బాబు, యారవ ప్రసాద్ రెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు దోలా శేషాద్రి, పాలపర్తి వెంకటేశ్వర్లు, ఉప్పలపాటి హరిబాబు, షేక్ ఖాజా రహంతుల్లా, ఇర్రి కోటిరెడ్డి, మద్దిశెట్టి రమాదేవి, ఆవుల రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు స్టడీమెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-యర్రగొండ పాలెం : ప్రభుత్వ ఆదేశాల ననుసరించి పదోతరగతి పబ్లిక్ పరీక్షలు దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు డిసిఇబి వారు స్టడీమె టీరియల్ పంపిణీ చేశామని ఎంఇఓ పి.ఆంజనేయులు తెలిపారు. ఉపాధ్యాయులు ఇప్పటికే సిలబస్ పూర్తి చేసి తగువిధంగా మార్గదర్శనం చేసినప్పటికీ స్టడీమెటీరియల్ ప్రతీ విద్యార్థికీ చక్కగా ఉపకరిస్తుందన్నారు. రాబోయే 45 రోజులు పాటు ప్రణాళికతో చదివితే మంచి ఫలితాలు రాబట్టవచ్చుననీ ప్రతీ పాఠశాల వారు కూడా వారి విద్యార్థులు మండలంలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలతో జయకేతనం ఎగుర వేయాలని తద్వారా ప్రభుత్వం ఇచ్చే మెడల్స్, నగదు బహుమతులు పొందవచ్చని పిలుపునిచ్చారు. అంతకు ముందుగా అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నందగోపాల్, జేమ్స్ పాల్ జయచంద్ర, శ్రీకాంత్, కోటేశ్వరరావు, మూర్తి, హనుమా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నివారణపై అవగాహన

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని మండలంలోని చిన్నారికట్ల గ్రామ సచివాలయంలో వైద్యాధికారి పృధ్వీరాజ్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది మంగళవారం కుష్టు వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి పృధ్వీరాజ్ మాట్లాడుతూ ఎవరికైనా స్పర్శ లేని మచ్చలు రాగి రంగు గల పొడలు కుష్టు లక్షణాలు ఉన్నట్లయితే వైద్య సిబ్బందికి తెలియజేసి వెంటనే డాక్టర్ను సంప్రదించాలన్నారు పలు సూచనలు సలహాలు చేశారు. సందర్భంగా కుష్టు వ్యాధిని నిర్మూలిద్దాం అంటూ అందరూ ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ నారాయణరెడ్డి హెల్త్ సూపర్వైజర్ వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే హెచ్ పి శ్రావణి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు ఆరోగ్య కార్యకర్త డి సుజాత ఆశ అంగన్వాడి కార్యకర్తలు గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. తొలుత గాంధీ మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అక్క చెల్లెమ్మల సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

- దర్శి వైసీపీ సమన్వయకర్త బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

విశాలాంధ్ర-ముండ్లమూరు : అక్కా చెల్లెమ్మల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన సాగుతుందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి వైసీపీ సమన్వయకర్త బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. ముండ్లమూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం డ్వాక్రా మహిళలకు వైయస్సార్ ఆసరా రుణమాఫీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డికి మహిళలు అభిమానులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి సంక్షేమ లక్ష్యంగా వైయస్సార్ ఆసరా, అమ్మ ఒడి, విద్యాదీవెన, పథకాలు అమలు చేస్తూ వారి అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్నారన్నారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత సీఎం జగన్‌దే అని అన్నారు. రాష్ట్రంలో 13 జిల్లాలలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ లుగా 7మందికి మహిళలకు పదవులు కట్టబె ట్టారన్నారు. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ మహిళా అభివృద్ధికి సంక్షేమం కోసం పాటుపడేందుకు ముందుకు వచ్చిన నా బిడ్డ దర్శి సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఆమె కోరారు. బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ ఎన్నికల హామీలను 99 శాతం నెరవేర్చి నవరత్నాల ద్వారా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. ముఖ్యమంత్రి జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం నాలుగో విడత చెక్కు 7 కోట్ల 22 లక్షల 97 వేల 81 రూపాయలు చెక్కును డ్వాక్రా మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి పివి రమణ, వైకెపి ఏరియా కోఆర్డినేటర్ వసుంధర దేవి, ఎంపీడీవో బి శంకర రావు, ఈవో పి ఆర్ డి శ్రీదేవి, వైకాపా సీనియర్ నాయకులు కాపా రమణారెడ్డి, మండల వైసీపీ మాజీ కన్వీనర్ సూది దేవర అంజయ్య, ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి, జడ్పీటీసీ తాతపూడి మోజేష్ రత్నం రాజు, వైస్ ఎంపీపీ వేముల పద్మావతి జానకి రామయ్య, వైస్ ఎంపీపీ బంక రమణమ్మ నాగిరెడ్డి, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు మేకల వెంకటేశ్వర రెడ్డి, సర్పంచుల సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు చింతా శ్రీని వాసరెడ్డి, వైస్ సర్పంచి జ్యోతి బిజ్జం కృష్ణారెడ్డి, సర్పంచ్ గోపన బోయిన వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, గొంది వెంకటప్పరెడ్డి, జన మాల నాగేంద్ర పిచ్చయ్య, మేదరమెట్ల కోదండరామయ్య, కందిమల్ల గీతాంజలి, మహిళలు పాల్గొన్నారు.

ఎస్టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-కనిగిరి : ఎస్టీయూ కనిగిరి మండల నూతన కార్యవర్గ ఎన్నిక మంగళవారం తేదీ ఎంహెచ్ ఆర్ స్కూల్ కనిగిరి జరిగింది.ఈ ఎన్నికల అధికారిగా వై. రామచంద్రారెడ్డి, పరిశీలకునిగా ఎం.హరినాథ్‌రెడ్డి వ్యవహరించారు. కనిగిరి మండల అధ్యక్షునిగా తుమ్మా వెంకటేశ్వర రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జి. ప్రసన్నాంజనేయులు,ఆర్థిక కార్యదర్శిగా ఎస్. మురళీమోహన్ రెడ్డి, గౌరవాధ్యక్షునిగా దేవిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మహిళా కార్యదర్శిగా చిలకల విజయలక్ష్మి, మైనార్టీ కన్వీనర్‌గా షేక్ ఖాసిం సాహెబ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే జిల్లా కౌన్సిలర్స్ గా దొడ్డా తిరపతి రెడ్డి, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, దబ్బుగొట్టు ప్రసాద్, నల్లూరి శ్రీలత, జె.సి. రమణారెడ్డి, బోయళ్ళ వెంకటేశ్వర్లు, కె.తిరుపాలు, షేక్ దస్తగిరి,కె.రవిశంకర్, ఆర్ వి ఎస్ ఆది నారాయణను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం పలు తీర్మా నాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ప్రభుత్వం ఉపాధ్యాయులకు ప్రతినెలా ఒకటవ తేదీనే జీతాలు చెల్లించాలని, పిఎఫ్ రుణాలు , ఏపీ జీఎల్ఐ లోన్లు బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సరెండర్ లీవ్ బకాయిలను వెంటనే చెల్లించాలి. ప్రభుత్వం వెంటనే 30శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ ప్రకటించాలి. జిపిఎస్ ను రద్దుచేసి, సిపిఎస్ స్థానంలో ఓపిఎస్ అమలు చేయాలని తీర్మానించారు.

నేడు రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-దర్శి : దర్శి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు రమేష్, హరి తెలిపారు. ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్,గణేష్ రెస్టారెంట్ ఎస్ టి ఆర్ మార్కెటింగ్ లైన్స్ క్లబ్ ఐసిఐసిఐ బ్యాంక్ మరియు ఇతరుల సహకారంతో రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ క్యాంపును నిర్వహించు చున్నట్లు వారు పేర్కొన్నారు.

ప్రజలు రక్తదానం చేసి కష్టాల్లో ఉన్న వారిని వ్యాధిగ్రస్తులను ఆదుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ శిబిరాన్ని జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు.

నిజం గెలవాలి యాత్రను జయప్రదం చేయండి

- నాదెండ్ల బ్రహ్మం

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గంలో 31న నిజం గెలవాలి పర్యటనలో భాగంగా టీడీపీ రాధ సారధి మాజీ ముఖ్య మంత్రి నారాచంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పర్యటనన్నాందున పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చెయ్యాలని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మరియు దర్శి నియోజకవర్గ పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం అన్నారు. బుధవారం తాళ్లూరు మండలం తూర్పు గంగవరం గుంటి గంగమ్మ వద్ద గల తేజా వృద్ధాశ్రమం, ముండ్లమూరు మండలం సింగన్నపాలెం మరియు దర్శి నగర పంచాయతీలోని 5వ వార్డులో పార్టీ నాయకులతో కలిసి అయన ఏర్పాట్లను నాదెండ్ల బ్రహ్మం పరిశీలించారు.అయనతో పాటు తాళ్లూరు, ముండ్లమూరు, దర్శి మండల పార్టీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, కూరపాటి శ్రీను, చిట్టె వెంకటేశ్వర్లు, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, వైస్ చైర్మన్ స్టీవెన్, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శులు శాగం కొండారెడ్డి, మానం రమేష్, వల్లభనేని సుబ్బయ్య, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షేక్ బడే, తెలుగు యువత కార్యదర్శి వేణు తదితరులు పాల్గొన్నారు.

క్యాట్ ఒలంపియాడ్ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-కనిగిరి : క్యాట్ ఒలంపియాడ్ పరీక్షల్లో కనిగిరి శ్రీ చైతన్య సిరాజ్ విద్యార్థులు ప్రతిభ చెప్పారు. ఈ పరీక్షల్లో షేక్ నజీహా, పి వంశీ వెంకట్, కె జ్ఞానేశ్వర్, కే వెంకట ప్రసూన్ నలుగురు విద్యార్థులు 4వేల నగదుతో పాటు మిగిలిన 30 మంది విద్యార్థులు బంగారు పథకాలు, ప్రశంసాపత్రం అందుకున్నారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ అనీష్ భాను, ఏజీఎం అంజయ్య, ఆర్ఐ అనిల్ కుమార్, కోఆర్డినేటర్ మల్లికార్జున్ అభినందించారు. కార్యక్రమంలో డీన్స్ రవికుమార్, వెంకట్రావు, ఇన్‌చార్జి శ్రీనివాస్, మునీర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పొగాకుకు ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న సాగు

విశాలాంధ్ర-తాళ్లూరు : పొగాకు పంటకు ప్రత్యామ్నాయంగా రైతులు మొక్కజొన్న సాగు వైపు దృష్టి సారిస్తున్నారని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాదరావు అన్నారు. శివరామపురంలో మంగళవారం జాతీయ ఆహార భద్రత మిషన్ క్షేత్ర సందర్శన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి బి ప్రసాదరావు మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక రకాలు అందుబాటులో ఉన్నాయని వీటిని సాగు చేసి రైతులు పొగాకు పంటకు ప్రత్యామ్నాయంగా నికర ఆదాయం పొందవచ్చన్నారు. వ్యవసాయ సహాయకులు ఎం రాజశేఖర్ రెడ్డి, క్లస్టర్ రైతులుపాల్గొన్నారు.

డాక్యుమెంట్లు పోయినవి

పసుపులేటి పద్మావతి, భర్త సుబ్బారావు (లేటు) అను నేను బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం మామిడాలవారి పాలెం, యాజలి గ్రామం నివాసినైయున్నాను. అయితే యాజలి నుండి పిట్లలవానిపాలెం ఆటోలో ప్రయాణం చేయుచుండగా డాక్యుమెంట్లు పోయినవి. ఎంత వెతికినను కనిపించలేదు. డాక్యుమెంటు నెంబరు : 613/2002, సర్వే నెంబరు : 120, 122/1, ఎవరికైనా దొరికిన యెడల సెల్ :9948162705 నెంబరుకు తెలియజేయగలరు.

గురుబ్రహ్మానికి కన్నీటి వీడ్కోలు

విశాలాంధ్ర-కనిగిరి : సీనియర్ వైద్యులు, మానవతవాది, పేదల పక్షపాతి అయిన చప్పరం గురుబ్రహ్మం ఆదివారం రాత్రి బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. సోమవారం రాత్రి పార్థివ దేహాన్ని కనిగిరిలోని స్థానిక విశ్వదయ నర్సింగ్ హోమ్‌లో ప్రజల సందర్శనార్థం ఉంచారు. గురుబ్రహ్మం పార్థివ దేహాన్ని కనిగిరి తాలూకాలోని వైద్యులు, న్యాయవాదులు, అధికారులు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకులు వై రవీంద్రబాబు, సయ్యద్ యాసిన్, జిపి రామారావు, బాలిరెడ్డి, పందిటి మోహన్, నాసర్, కృష్ణారెడ్డి, సిపిఎం పిసికేశవరావు, తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ చిన్న మస్తాన్, రీటా ఫయాజ్, కోట శ్రీకాంత్, వైసీపీ ఇంచార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మన్ సూరసాని మోహన్‌రెడ్డి కనిగిరి జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి కోఆప్షన్ సభ్యులు చింతం శీను పీసీపల్లి జడ్పిటిసి ఓకే రెడ్డి కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం మాజీ ఎంపీటీసీ వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి, లతీఫ్, మారుతి,సత్యాలు,చంద్ర, అద్దంకి చిన్నబాబు,రాచపూడి వెంకటేశ్వర్లు, కార్యకర్తలు,ప్రజలు స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, ఆర్ఎంపీలు, ప్రజా సంఘాల నాయకులు, ఆర్యవైశ్య నాయకులు సందర్శించి నివాళులర్పించారు. గురుబ్రహ్మం ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి భగవంతుడు సంరక్షించాలని కోరారు. సీనియర్ వైద్యులు గురుబ్రహ్మం అంతిమయాత్రకు కనిగిరి ప్రజలు కన్నీటి వీడ్కోలు పలికారు. గురుబ్రహ్మం కుమారుడు వాసు మిత్రబృందమైన దర్శి వెంకట సుబ్రహ్మణ్యం, బచ్చు శ్రీనివాసులు, భాస్కర్ రావు బంధువులు ఇతర మిత్రుల ఆధ్వర్యంలో కనిగిరి సుగుణవతమ్మ ఆస్పత్రి నుంచి గార్లపేట బస్టాండ్ లోని ఆరామక్షేత్రం వద్దకు భారీ ర్యాలీ నిర్వహించారు. హితుల వేదమంత్రాలతో సాంప్రదాయబద్ధంగా గురు బ్రహ్మం కుమారుడు వాసు అంత్యక్రియలు నిర్వహించారు. కులమతలకతీతంగా ప్రజలందరూ పాడెను మోసి వైద్యులు గురు బ్రహ్మానికి జోహార్లు అర్పించారు.

విద్యాభివృద్ధికి చేయూత

విశాలాంధ్ర-పర్చూరు: పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ఉన్నతికి సహాయ సహకారాలు అందిస్తామని డాక్టర్ పాలేరు శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని ఉప్పుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండళవారం గత ఏడాది పదవ తరగతి పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతి అందించారు. డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తన తండ్రి స్వర్గీయ పాలేరు సుబ్బారావు(ఇంజనీరు) పేరున లక్ష రూపాయలను బ్యాంకులో ఫిక్సడ్ డిపాజిట్ చేసి పాఠశాల యాజమాన్యానికి అందించామని, దానిపై వచ్చే వడ్డీని ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు అందించాలని లక్ష్యంగా అందించామని తెలిపారు. దానిలో భాగంగా త్రినాద్‌కు రూ.5 వేలు, బషీరుల్లాకు రూ.3 వేలు, ఈశ్వరికి రూ.2 వేలు అందించామని తెలిపారు. ప్రధనోపాధ్యాయురాలు జి.వసుంధరదేవి మాట్లాడుతూ దాతల సహకారం అభినందనీయమని, గ్రామస్థుల సహకారంతోనే పాఠశాల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాలేరు సుబ్బయ్య, పాలేరు శ్రీను, సీఆర్పీ సాయి ఉన్నారు.

ప్రమాదకర వ్యర్థాలపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-పర్చూరు: తడి, పొడి ప్రమాదకర వ్యర్థాలపై అవగాహన ఉండాలని సెర్ఫ్ సంస్థ ప్రతినిధి నారాయణ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పారిశుధ్యంపై సెర్ఫ్ సంస్థ, ఐటీసీ సంస్థ సంయుక్తంగా అవగాహనకార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వ్యర్థాలను సేకరించటపోవటం వలన డెంగ్యూ, టైఫాయిడ్ వంటి వ్యాధులు సంక్రమిస్తున్నాయని, వ్యర్థాలను తగులపెట్టుట వలన కాలుష్యం పెరిగి ప్రమాదంగా ఉంటుందని తెలిపారు. చెత్త సేకరణ కేంద్రాలలో తడి వ్యర్థాలను ఎరువుగా, పొడి వ్యర్థాలను రీసైక్లింగ్ చేసి ఉపయోగించాలని తెలిపారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ రామకృష్ణ, అరుణ, కార్యదర్శులు, సర్పంచ్‌లు, వాలంటీర్స్, వీఓఏలు, ప్రదేశిక సభ్యులు ఉన్నారు.

వాకింగ్ అసోసియేషన్ వితరణలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఎన్ఆర్అండ్‌పీఎం హైస్కూల్ చీరాల వాకర్స్ అసోసియేషన్ సభ్యులు గ్రంధి నరసింహారావు, మాదల చిన సుబ్బారావుల ఆర్థిక సహకారంతో ఆర్యవైశ్య కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో చైతన్య మనో వికాస కేంద్రంనకు బస్తా బియ్యం, పాపరాజు తోటలోని రామస్థంభంనకు బస్తా బియ్యం అందించారు.నేషనల్ షూటింగ్ బాల్ పోటీల నిమిత్తం షూటింగ్ బాల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బాబూరావుకి వాకర్స్ అసోసియేషన్ రూ.5000 ఆర్థిక సహాయం అందించారు. పోలుదాసు రామకృష్ణ, చారుగుళ్ళ గురు ప్రసాద్, గొడవర్తి సుధాకరరావు, అమరా వీరాంజ నేయులు, చేబ్రోలు బాబాజీ, కెవి సుబ్బారావు, గుర్రం బదరినాథ్, చింతా రమేష్, పూర్ణచంద్రరావు, శీరాం రమేష్, సుభాషిణి, జివై ప్రసాద్, వాకింగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - బాపట్ల : రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండాలని బాపట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసన్నకుమారి తెలిపారు. 35వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా బాపట్ల రవాణా శాఖ కార్యాలయంలో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి ప్రయాణం చేయాలని, మితి మీరిన వేగం ప్రమాదకరమని,మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని ఆటోలలో పరిమితి మించి ప్రయాణికులను ఎక్కించ రాదన్నారు. రహదారి భద్రతకు సంబంధించిన వైద్యులు నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినప్పుడు మాన వత్వంతో స్పందించి ప్రతి ఒక్కరూ 108కి ఫోన్ చేసి ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. రవాణా శాఖ కార్యనిర్వహణ అధికారులు ఉష, రాజశేఖర్ బాబు.ఆర్టీసీ హెవీ డ్రైవింగ్ స్కూల్ శిక్షణ అధికారి శ్రీనివాసరావు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

క్రీస్తు మార్గంలో జీవించాలి

విశాలాంధ్ర-పర్చూరు: సమాజంలో ప్రతి ఒక్కరు క్రీస్తు మార్గంలో భయభక్తులతో జీవించాలని జంగారెడ్డిగూడెంకు చెందిన దైవసేవకులు ఏఆర్ పీటర్‌సన్ తెలిపారు. స్థానిక ఖాజాఖిజర్ మహల్ నందు హెూలీ గాడ్ వర్షిప్ టెంపుల్ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బ్రదర్ పీటర్‌సన్ ప్రసంగిస్తూ క్రీస్తు మార్గాన్ని విడవరాదని, పాప క్షమాపణతో దేవుని ఆలయానికి రావాలని, మారు మనస్సు పొంది జీవించాలని తెలిపారు. విందు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సంఘ కాపరి పూరిమిట్ల డేవిడ్‌రాజు, అతిధులు లక్కిపోగు డేవిడ్, అంతర్జాతీయ సువార్త సేవకులు పూరిమిట్ల జాన్‌బాబు, సంగీత బృందం పి.విజయ సురేష్ ఉన్నారు.

నేడు టంగుటూరుకు నారా భువనేశ్వరి

విశాలాంధ్ర- టంగుటూరు: తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్య క్షులు నారా చంద్రబాబునాయుడు సతీ మణి నారా భువనేశ్వరి టంగుటూ రులో జరిగే నిజం గెలవాలి కార్య క్రమానికి హాజరవు తున్నారని టంగుటూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుల కామని విజయ్ కుమార్ తెలియజేశారు. నారా భువనేశ్వరి బుధవారం మధ్యహ్నాము 2.30 గంటలకు టంగు టూరు చేరుకుంటారని, వారి పర్యటన నేపథ్యంలో తెలుగు దేశం రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య నేతృత్వంలో రూట్‌మ్యాప్‌ను సిద్దం చేశామని చెప్పారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ తో టంగు టూరుకు చెందిన దుగ్గినేని అరుణ్ కుమార్ కలతచెంది గుండెపోటుతో మృతిచెందారు, వారి కుటుంబాన్ని నారా భువనేశ్వరి పరామర్శిస్తారు అని తెలియజేశారు. నిజం గెలవాలి అనే కార్యక్రమానికి మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బెజవాడ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్, కామని నాగశ్రీను, జక్కుల శ్రీను పాల్గొన్నారు.

గాంధీ జీవితం అందరికీ ఆదర్శం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : జాతిపిత మహాత్మా గాంధీ జీవితం అందరికీ ఆదర్శం అని నియోజకవర్గ తెదేపా ఇంఛార్జి ఎం.ఎం కొండయ్య అన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా చీరాలలో ఉన్న నల్ల గాంధీ విగ్రహానికి, తెల్ల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అహింస,సత్యాగ్రహ దీక్షలతో భారత దేశానికి బ్రిటీషు ప్రభుత్వం నుండి స్వాతంత్ర్యం సంపాదించిన మహనీయుడని కొనియాడారు.అనంతరం తెదేపా కార్యాలయంలో మహాత్మా గాంధీ జీవిత చరిత్రను మైక్రో ఆర్ట్‌తో రూపొందించిన మహితను సన్మానించి,ఆమె ప్రతిభకు ప్రోత్సాహంగా ఐదు వేల రూపాయలు బహుమానంగా అందించారు. యువ నాయకులు ఎం.గౌరీ అమర్‌నాథ్,స్థానిక నాయకులు కూరపాటి పూర్ణ, కౌతరపు జనార్ధన్‌రావు,గజవల్లి శ్రీనివాసరావు, రత్నబాబు, ఉమా వెంకటేష్,శ్రీనివాస్ తేజ, నరాల తిరుపతి రాయుడు, దగ్గుబాటి వెంకట్రావు, నాగేశ్వరరావు, సుభన్ రెడ్డి,మనోహర్ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలు తెలియాలి

విశాలాంధ్ర - చీరాల : అటో డ్రైవర్లు ఎక్కడ పడితే అక్కడ ఆటోలు నిలుపరాదని,ట్రాఫిక్ నియమాల పట్ల డ్రైవర్లు అవగాహన కలిగి ఉండాలని చీరాల ఒకటవ పట్టణ సీఐ శేషగిరిరావు అన్నారు. మంగళవారం చీరాల అంబేద్కర్ భవన్‌లో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ శేషగిరిరావు మాట్లాడుతూ చీరాల పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో రామాపురం, ఓడరేవు సముద్ర తీరానికి తెలంగాణ బెంగుళూరు నుంచి పర్యాటకులు వస్తుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై గోపి,ఏఎస్ఐ చినబోతుల శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్ చెల్లి స్టీఫెన్, పోలీస్ సిబ్బంది,ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకే జాబ్ మేళా

విశాలాంధ్ర - రేపల్లె : నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు తెలిపారు. పట్టణంలోని ఏబీఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేశారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాలు కోసం నిరుద్యోగ యువత ఎదురు చూడకుండా విద్యార్హతలు ఆధారంగా వివిధ కంపెనీలలో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి లక్షల్లో ఉద్యోగ నియామకాలు చేపట్టారని గుర్తుచేశారు. ప్రభుత్వానికి యువత అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ వర్ధంతి

విశాలాంధ్ర-పర్చూరు: మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు స్థానిక అమ్మవారి దేవస్థానం వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి మామిడిపాక హరి ప్రసాద్, తవ్వా భవన్నారాయణ, కాసా అజయ్, పొత్తూరి వెంకటేశ్వరరావు, తెలనాకుల కమలాకరరావు, తాటి లింగేశ్వరరావు, రంగా ఉన్నారు.

8న బాపట్లలో షర్మిల రోడ్ షో

విశాలాంధ్ర - బాపట్ల : ఫిబ్రవరి 8వ తారీకు సాయంత్రం బాపట్లలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు షర్మిల రోడ్డు షో ఉంటుందని జిల్లా మైనార్టీ అధ్యక్షులు పఠాన్ రాజేష్ తెలిపారు. మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ తొలిసారిగా కాంగ్రెస్ బాధ్యతలు తీసుకున్న తరువాత బాపట్లకు షర్మిలా రానున్నారని ప్రతి కార్యకర్త విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. మండల అధ్యక్షులు పల్లపట్ల శంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు రోశయ్య పోల్ రెడ్డి,గాంధీ ,మహిళా అధ్యక్షురాలు దండు రేణుక,అమనుల బేగ్, నాయబ్ రసూల్,ముజుబు ర్రహ్మాన్,షేక్ బుజ్జి, రవిరాజు, సురేందర్, ధోనిపూడి రవి,శీలం సాగర్ తదితరులు పాల్గొన్నారు .

గాంధీజీ బోధనలు నిత్య నూతనం

విశాలాంధ్ర - బాపట్ల : గాంధీజీ సిద్ధాంతాలు ఎల్ల కాలాలలో,అన్ని దేశాలకు నిత్య నూతనమైనవి అని ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు అన్నారు.గాంధీజీ 76వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ బోధనలు అజరామరమైనవి అని ఎన్నటికీ ప్రాసంగికత కోల్పోవని గాంధీజీ ఒక్క భారతదేశానికే కాక ప్రపంచ వ్యాప్తంగా ఆదర్శనీయుడని పలు దేశాల నాయకులు ఆయన నుండి స్ఫూర్తి పొందార్గన్నారు. బాపట్ల డిప్యూటీ తశీల్దార్ కె.శ్రీదేవి, సర్వేయర్ మాధవి,సిబ్బంది భవానీ,శ్రీనివాస్, గౌరీ పాల్గొన్నారు.

మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకే ఆసరా

ఎంపీ మోపిదేవి వెంకటరమణ

విశాలాంధ్ర - రేపల్లె : మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఆసరా పథకాన్ని అమలు చేస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు చెప్పారు. పట్టణంలోని సీత రామయోగిని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ ఆసరా పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మోపిదేవి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ఆశయంగా సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లారని చెప్పారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ఆసరా పథకం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించుకునేలా ఆర్థిక సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. ఆసరా పథకం కింద మండలంలో మహిళలకు సుమారు రూ. 5 కోట్ల ఖర్చు చేశారని తెలిపారు. పట్టణంలో వైఎస్ఆర్ ఆసరా పథకం నాలుగవ విడత కార్యక్రమం వారోత్సవాల సందర్భంగా అర్హులైన 304 స్వయం సహాయక సంఘ సభ్యులకు రూ. 5,51,68,923 కోట్ల చెక్కును అందజేశారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చెయ్యాలని మహిళలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ గణేష్,పట్టణ అధ్యక్షుడు గడ్డం రాధ కృష్ణ మూర్తి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

వందనంకు డాక్టరేట్ అవార్డు

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని పేరలి గ్రామానికి చెందిన వీరాస్వామి సర్వీస్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్పర్సన్ గొర్రెముచ్చు వందనం డాక్టరేట్ అందుకున్నారు. ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డును హైదరాబాదులోని ఆర్టీసీ క్రాస్ రోడ్డు సిటీ కల్చరల్ వేదికలో జరిగిన వేడుకలో వందనంను ఘనంగా సత్కరించి ప్రధానం చేశారు. ఫౌండర్ అండ్ చైర్మన్ ఆకుల రమేష్ మాట్లాడుతూ గొర్రెముచ్చు వందనం 2019 కోవిడ్ సమయంలో వీరస్వామి ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారన్నారు.వలస దినసరి కూలీలకు నిత్యావసర వస్తువులు, కూర గాయలు, మాస్కులు,శానిటైజర్స్ ఎండాకాలంలో చలివేంద్రాలు, అడవిలో ఉన్నటువంటి ఎస్టీలకు తాగునీటి బావి ఏర్పాటు చేయటం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్నదాన కార్య క్రమాలు, వృద్ధులకు దుప్పట్లు,మహిళలకు చీరలు, ఉచిత వైద్య శిబిరాలు, కంటి పరీక్షలు నిర్వహించి, 350 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేశారన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి మొక్కలు పంపిణీ అంతరించి పోతున్నటువంటి కళారంగాన్ని వీఎస్ ఫౌండేషన్ ద్వారా బ్రతికిస్తూ ఒక రచయితగా, డైరెక్టర్గా కూడా గుర్తింపు తెచ్చుకున్నారు. గుర్రం జాషువా జయంతి సందర్భంగా కళాకారులకు పద్యాల పోటీలు నిర్వహించి అందులోని విజేతలకు నగదు బహు మతులు అందజేశారన్నారు. ఈ సేవలు అన్నిటినీ గుర్తించి సర్వే చేసి గొర్రెముచ్చు వందనంకు డాక్టరేట్ అవార్డును అందజేశారు. పలువురు అభినం దించారు. ఈ కార్యక్రమంలో కె.జోదయ్య గౌడ్,గొప్పి నరసింహారావు, గాలి వినోద్ కుమార్,ఏడుకొండలు, షాలేము రాజు, అనూష, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : రాబోవు ఎన్నికలలో ప్రభుత్వం స్థాపించేది టీడీపీ,జనసేన కూటమినని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. మంగళ వారం మండల పరిధిలోని కనకాల గ్రామానికి చెందిన వివిధ సామాజిక వర్గాల ప్రజలు అనగానే సమక్షంలో 36 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిపోయారని ఆయన అన్నారు. సంక్షేమం అభివృద్ధి ఉపాధి సక్రమంగా ప్రజలందరికీ అందా లంటే టిడిపి ప్రభు త్వాన్ని స్థాపించుకోవాలన్నారు. మండల టీడీపీ నాయకులు పూషడపు కుమార స్వామి దివి రాంబాబు కందుల వెంకటేశ్వరరావు ఎంఆర్ కే మూర్తి, ఉప్పల సాంబశివరావు, నాగుల పున్నారావు,శంకర్ బాబు పాల్గొన్నారు.

గాంధీకి ఘన నివాళులు

విశాలాంధ్ర - బాపట్ల : జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో నాయకులతో కలసి మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గడియార స్తంభం వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

విజయంతో వర్ధిల్లు 'నరేంద్రుడా'

విశాలాంధ్ర - కర్లపాలెం : నరేంద్రుడా విజయంతో వర్ధిల్లా నీ కష్టానికి తగని ప్రతిఫలం దక్కుతుందని టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మకు 94 ఏళ్ల వృద్ధుడు గొట్టిముక్కల అంకినిడు ఆశీర్వ దించాడు. మండలంలోని గణపవరం పంచాయతీ చినపులుగువారిపాలెం గ్రామంలో తెదేపా,జనసేన పార్టీ నాయకులతో కలిసి వెళ్లి టిడిపి, జనసేన ఉమ్మడి మినీ మేనిఫెస్టోను మహిళామణులకు వివరించారు. అనంతరం తన గురించి వివరించే పుస్తకం చీర, చేతి సంచి ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు .ఈ సంధ్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయడానికి రాజకీయాల్లోకి వచ్చాను.ఆశీర్వదించి రాబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకే రాగానే మిని మానిఫెస్టోలోని 6 పథకాలు అమలు చేస్తామన్నారు. వైసిపి ప్రభుత్వంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు.రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలంటే అది తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, సైనికులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నాటుసారా, అక్రమ మద్యం కట్టడి చేయాలి

- ఇసుక అక్రమ రవాణా చేసే వాహనాలను సీజ్ చేయాలి
- విధుల్లో నిర్లక్ష్యం, అక్రమాలకు పాల్పడితే శాఖాపరమైన చర్యలు
- జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర - బాపట్ల : నాటుసారా, అక్రమ మద్యం కట్టడికి అనుమానిత ప్రాంతాలలో నిరంతర దాడులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సెబ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయ సమావేశ హాలులో సెబ్ అధికారులతో నాటు సారా, అక్రమ మద్యం, అక్రమ ఇసుక, ఇతర అంశాలపై ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు సెబ్ అధికారులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలన్నారు. జిల్లాలో నగరం, బాపట్ల, చీరాల సెబ్ స్టేషన్ల పరిధిలోని కొన్ని ప్రాంతాలలో నాటుసారా అక్రమ తయారీ జరిగే అవకాశం ఉందన్నారు.ఆ ప్రాంతాలలో వరుస దాడులు నిర్వహించి కట్టడి చేయాలన్నారు.సివిల్ పోలీసులతో సమాచారం పంచుకుంటూ కార్డెన్ సెర్చ్లు నిర్వహించాలన్నారు. రైల్వే, రోడ్డు మార్గాల ద్వారా ఇతర రాష్ట్రాల మద్యం జిల్లాలోకి వచ్చే అవకాశం ఉన్నందున వాహన తనిఖీలు నిరంతరం నిర్వహించాలన్నారు. చిన్న మొత్తంలో అక్రమ మద్యం పట్టుబడితే పూర్తిస్థాయిలో క్షుణ్ణంగా విచారిస్తే ఎక్కువ మొత్తంలో అక్రమ మద్యం పట్టుబడే అవకాశం ఉంటుందన్నారు. ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేసి వాహనాలను సీజ్ చేయాలన్నారు. కేసుల విచారణ వేగవంతంగా నిర్వహించాలని, ముద్దాయిలను అరెస్ట్ చేసి,కోర్టులో ఛార్జ్ షీట్లు దాఖలు చేయాలన్నారు. పాత నేరస్థుల కార్యకలాపాలపై నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. నిబద్ధతతో విధులు నిర్వహించాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన, అక్రమాలకు పాల్పడిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ సెబ్ అధికారులను హెచ్చరించారు. అడిషనల్ ఎస్పీ పి.మహేష్, సెబ్ ఏఇఎస్ జి.నరసింహారావు, జిల్లాలోని సెబ్ సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

దర్శిలో బీఆర్ అంబేద్కర్ సామాజిక భవనం నిర్మిస్తాం

జిల్లా చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ సామాజికభవనం స్థలం కేటాయించి, భవనాన్ని నిర్మిస్తామని జిల్లాపరిషత్ చైర్మన్ బుచేపల్లి వెంకాయమ్మ, వైసీపీ ఇన్‌చార్జి డాక్టర్ బుచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర దళిత సేన ప్రజా సంఘాల నాయకులు జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నాయి. పాలకులు మారుతున్న దర్శి నియోజకవర్గ కేంద్రంలో జాతీయస్థాయి మహనీయుల జయంతి, వర్ధంతి, సభలు, సమావేశాలు, ఇతర సామాజిక కార్యక్రమాలు జరుపుకోవాలని అంటే చెట్లు కింద పుట్లల కింద ఇతర ప్రైవేట్ స్థలాలలో కార్యక్రమాలు నిర్వహిస్తుంటే నియోజక వర్గంలోని ఎస్సీ,ఎస్టీ మైనార్టీ ప్రజలు ఆర్థికంగా సామాజికంగా పలు ఇబ్బందులు పడుతున్నా పాలకులు పట్టించుకోవటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా దర్శి నియోజకవర్గ కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక భవనం ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన జిల్లా చైర్‌పర్సన్ వెంకాయమ్మ, దర్శి ఎక్స్ ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాదరెడ్డి మాట్లాడుతూ స్థలం విషయంపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపి, మా సొంత నిధులతో దర్శినియోజకవర్గ కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక భవనం నిర్మిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాచపూడి మోషే, వైఎస్ఆర్‌పీపి ఎస్సీ సెల్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు గాలిముట్టి దేవప్రసాద్, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ దర్శి కన్వీనర్ శ్రీమతి కాపూరి నాగమణి,మల్లెల జాన్ ప్రసాద్,గర్నెపూడి చిన్న ఏసోబు, రమేష్, రాచపూడి సునీల్,తదితరులు పాల్గొన్నారు.

కుష్టి వ్యాధిపై అవగాహన

విశాలాంధ్ర-సింగరాయకొండ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ చైతన్య కృష్ణ ఆధ్వర్యంలో స్పర్శ కుష్టువ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించారు జనవరి 30వ తేదీ నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు జరుగుతుందని తెలిపారు డాక్టర్ దినేదర్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి అన్ని ఇతర వ్యాధుల మైకో బ్యాక్టీరియల్ లేప్రే అనే సూక్ష్మ క్రిమితో సంక్రమిస్తుంది అని తెలిపారు. అవగాహన కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ డాక్టర్ వంశీధర్ డాక్టర్ లీనా రేఫెల్ ధామ వెంకటేశ్వర్లు సాంబశివరావు శ్రీనివాసులు రెడ్డి ఆరోగ్య పర్యవేక్షకులు సయ్యద్ మసూద్ అలీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన ఆడుదాం-ఆంధ్రా పోటీలు

విశాలాంధ్ర-సింగరాయకొండ : ఆడుదాంఆంధ్ర ఆటలు పోటీలలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఎంతో మంది క్రీడాకారులు పాల్గొనే అవకాశం కల్పించినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి యావత్ క్రీడా లోకానుంచి మద్దతు ఉంటుందని నియోజకవర్గం కోఆర్డినేటర్ అశోక్ బాబు తెలిపారు. అట్టహాసంగా ఆడుదాం ఆంధ్రా పోటీల్లో గెలుపొందిన విజేతలకు సింగరాయకొండ ఎండిఓ జిమిఉల్ల, జరుగుమల్లి ఎంఈఓ శ్రీను విజేతలకు ట్రోఫీలు అందచేశారు. మంత్రి ఆదిమూలపు సురేష్ సహకరించిన వ్యాయామ ఉపాధ్యాయులకు నిర్వాహకుడు అశోక్ బాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. పీడీలు ఎంటి .ప్రసాద్, జంషీర్ చంద్రశేఖర్, కిరణ్, వెంకట్రావు హజరత్ అయ్యా ,కరుణాకర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

లైన్‌మెన్ శిఖామణి గుండెపోటుతో మృతి

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని రూరల్ లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న శిఖామణి మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందాడు. వీరి మృతికి చింతిస్తూ విద్యుత్ శాఖ మండల ఏఈ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ మృతదేహానికి నివాళులర్పించారు.

ఘనంగా అమరవీరుల దినోత్సవం

విశాలాంధ్ర-తాళ్లూరు : స్వేచ్ఛ కోసం సత్యం, అహింస మార్గాలను ఎంచుకున్న మహనీయులు మహాత్మా గాంధీజీ అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సుబ్బారావు అన్నారు. మండలంలోని బొద్ది కూరపాడు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం మహాత్మా గాంధీజీ వర్ధంతి సందర్భంగా అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి సుబ్బారావు, గ్రామానికి చెందిన విశ్రాంత సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎస్ అంజిరెడ్డి గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పడమటిపల్లి పాఠశాలలో...

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో పాఠశాలలలో మంగళవారం ఘనంగా గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. పడమటి పల్లి పాఠశాలలో గాంధీ వర్ధంతి వేడుకల్లో ఎంపీడీవో కే శ్రీనివాసులు రెడ్డి ఎంపీపీ జఫన్య ముఖ్య అతిథిలుగా పాల్గొని మాట్లాడుతూ సత్యం అహింస తన ఆయుధాలుగా స్వతంత్ర పోరాటం చేసి జాతిపితగా మహాత్మా గాంధీ నిలిచారని అన్నారు. గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో ఎంపీపీ జఫన్యా ఎంపీడీవో కే శ్రీనివాసులురెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వెలిగండ్ల పోలింగ్ కేంద్రాలు పరిశీలన

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని రామగోపాలపురం, కంకణంపాడు, గణేష్పపల్లి గుడిపాటి పల్లి తదితర పోలింగ్ కేంద్రాల్లో ఉండవలసిన కనీస మౌలిక వసతులను మంగళవారం కనిగిరి ఆర్డీవో జాన్ ఇర్విన్ పరిశీలించారు. వారితో పాటు వెలిగండ్ల ఎమ్మార్వో ఎన్ వాసు, ఎన్నికల డిటి టి. రమేష్ , డివిజనల్ ఆపరేటర్ రజిని, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్లు ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలి

విశాలాంధ్ర-మార్కాపురం : ప్రయాణీకుల ప్రాణాలు డ్రైవర్ల చేతిలో ఉంటాయని, డ్రైవర్లు ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలని ఆర్టీవో బి. అమర్నాయక్ కోరారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే డ్రైవింగ్‌పై శ్రద్ధ చూపుతారన్నారు. ప్రమాదాల నివారణలో ఇదో భాగమన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసో త్సవాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా స్థానిక ఆర్టీఏ కార్యాల య ప్రాంగణంలో మార్కాపురం పట్టణంలోని వివిధ రకాల వాహనాల డ్రైవర్లందరికీ ఉచిత మెడికల్ క్యాంపు మంగళవారం నిర్వహించారు. డ్రైవర్లు ప్రమాదాల నివారణకు ఎలా వ్యవహరించా లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎ. మాధవరావు అవగాహన కల్పించారు. ఆరోగ్య పరీక్షలను డాక్టర్ ప్రసాద్, డాక్టర్ కె వెంకటేశ్వర నాయకులు నిర్వహించారు.

ఆడుదాం-ఆంధ్రా విజేతలకు బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర-కనిగిరి : ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలో విజేతలైన క్రీడాకారులకు మంగళవారం కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్, కమిషనర్ డివిఎస్ నారాయణరావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం వైస్ చైర్మన్ మాణిక్యారావు, కౌన్సిలర్స్ పసుపులేటి అరుణోదర్ , బొట్టు శ్రీను, పీడీ కాశీ విశ్వనాధ్ రెడ్డి పాల్గొన్నారు.

గాంధీజీకి ఘన నివాళి

విశాలాంధ్ర-చీమకుర్తి : జాతిపిత మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా చీమకుర్తి బస్టాండ్ సెంటర్లో ఉన్న గాంధీ మహాత్మునికి లైన్స్ క్లబ్ చైర్మన్ నూనె హేమ సుందరం, సెక్రటరీ చలువాది రమేష్, ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు గాంధీజీ ఘన నివాళులర్పించారు. హేమ సుందరం మాట్లాడుతూ అహింస అనేటువంటి ఆయుధాన్ని ప్రజలకు అందించినటువంటి మహానుభావుడని అన్నారు.

గ్రానైట్ ఫ్యాక్టరీలపై వైసీపీ కక్ష్య సాధింపు

- అధికారులపై ఎమ్మెల్యే ఏలూరి ఆగ్రహం

విశాలాంధ్ర - మార్టూరు : టీడీపీ మద్దతుదారులపై మార్టూరు గ్రానైట్ ఫ్యాక్టరీలపై వైసీపీ వేధింపుల పర్వం ప్రభుత్వ కక్ష సాధింపు సరికాదని అధికారులపై ఎమ్మెల్యే ఏలూరి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మార్టూరులో అలాంటి ఉత్తర్వులు లేకుండా పలు జిల్లాల అధికారులు గ్రానైట్ పరిశ్రమలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే అధికారుల తీరుపై మండిపడ్డారు. మీకు ఎలాంటి అధికారం ఉండి నెల్లూరు జిల్లా నుండి ఇక్కడికి దాడులకు వచ్చారని అధికారుల్ని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా దాడులు చేయటం సరైన విధానం కాదని వారు చెప్పినంత మాత్రాన మీరు ఎలా వస్తారని అందరికీ ఒకే న్యాయం ఉండాలని మీ తీరు సరిగా లేదని అధికారులకు హెచ్చరించారు.మీ పై అధికారులు చెబితే అన్ని ఫ్యాక్టరీల మీద దాడులు చేయాలి కదా తెలుగుదేశం పార్టీ మద్దతుదారుల ఫ్యాక్టరీలపై దాడులు చేసి వేధింపులకు గురిచేస్తారా అంటూ ప్రజాస్వామ్యంలో ఇది సరైన పద్ధతి కాదంటూ పద్ధతి మార్చుకోవాలని అధికారులకు హెచ్చరించారు.లేని పక్షంలో న్యాయస్థానంలో సమాధానం చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ యజమానులు ఫ్యాక్టరీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో గాంధీ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ కార్యదర్శి కోమటికుంట్ల వీరయ్య మూలే వెంకటేశ్వరరెడ్డి గుంటగాని జోసెఫ్ మలినేని వెంకటేశ్వర్లు మాదాసు చిన బ్రహ్మయ్య మూలే మహేందర్‌రెడ్డి జంపని రమణారెడ్డి మోతుకూరి మహేంద్ర కసిరెడ్డి ఓబుల్‌రెడ్డి వేమూరి శీను సంఘన వీరస్వామి రెడ్డి తాటికొండ రామారావు మాదారపు సాయి పువ్వాడి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ ఎం. బాలక్రిష్ణ ఆధ్వర్యంలో సెబ్ సిబ్బంది,దాడి చేసి యద్దనపూడి. యేసెబు దగ్గర ఉన్న మద్య సీసాలు స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసారు. దాడులలో సబ్ ఇన్‌స్పెక్టర్,సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని అల్లినగరం సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు తెలిపారు. అల్లినగరం సబ్ స్టేషన్ పరిధిలోని అల్లినగరం, తిమ్మారెడ్డి పల్లె, ఎర్రగుంట్ల, ఒట్టి వేపమానుపల్లె గ్రామాలలో విద్యుత్ సరఫరాను ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిలిపివేస్తున్నట్లుగా పేర్కొన్నారు.

వైసీపీ గెలుపునకు ఐక్యమత్యంతో కృషి చేద్దాం

- జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో వచ్చా
- కనిగిరి వైసీపీ ఇన్‌చార్జి దద్దాల

విశాలాంధ్ర-పామూరు : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బాధ్యతలు స్వీకరించానని పార్టీ గెలుపు కోసం ఐక్యమత్యంతో కృషి చేద్దామని కనిగిరి వైసీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ పిలుపునిచ్చారు. ఇన్‌చార్జి బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటిసారి పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, వెలిగండ్ల కనిగిరి జడ్పీటీసీలు గుంటక తిరుపతి రెడ్డి, మడతల కస్తూరిరెడ్డి, మూలే గోపాల్ రెడ్డి తదితరులతో కలసి మంగళవారం మండలంలో పలువురు ముఖ్య నాయకులను మర్యాదపూర్వకంగా దద్దాల కలిశారు. వైసీపీ సీనియర్ నాయకులు వివేకా ఒమేగా విద్యాసంస్థల కరస్పాండెంట్ కల్లూరు రామిరెడ్డి, మండల యువజన అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, ఏఎంసి వైస్ చైర్మన్ షేక్ చాంద్ బాషా, ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్, ప్రచార దళ్ కార్యదర్శి షేక్ సంషూర్, మాజీ జెడ్పిటిసి మేడబలిమి గురవయ్య, అంచూరి సత్యంరెడ్డి గృహాలకు దద్దాల నారాయణ వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. స్వయంకృషి సేవా సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ అధ్యక్షులు, పంచాయతీ వార్డు మెంబర్ షేక్ నాయబ్ రసూల్ తో కలసి గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. అధ్యక్షులుపార్టీ ఆదేశాల ప్రకారం నడుచుకుంటామని కొందరు దద్దాల నారాయణకు చెప్పినట్లు తెలిసింది. కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షులు చల్లా సుబ్బారావు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ కాజా నాయబ్ రసూల్, పంచాయతీ వార్డు సభ్యులు ఇర్రి కృష్ణారెడ్డి, పిడుగు శ్రీనివాసులు, గట్ల విజయభాస్కర్‌రెడ్డి, ముడియాల అనంత రెడ్డి, నీరుకట్టు నాయబ్ రసూల్‌లు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కమిటీని రద్దు చేయాలి

విశాలాంధ్ర - బాపట్ల : ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా కేంద్రం వేసిన కమిటీని రద్దు చేసి రాజ్యాంగ హక్కులను కాపాడాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి మాల మహానాడు నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాలమహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ల అరుణ్‌కుమార్, మాలమహానాడు అధికార ప్రతినిధి శీలం రోజన్‌బాబు మట్లాడుతూ దేశంలో కాలం చెల్లిన వర్గీకరణను గతంలో సుప్రీంకోర్టు ఆర్టికల్ 341/ఎ ద్వారా దళితులను విభజించడం కుదరదని స్పష్టంగా చెప్పిందన్నారు. నేడు దళితులను విభజించే ప్రక్రియకు బిజెపి పునుకోవటం భాదకరం అన్నారు. బీజేపీలో మాల సామాజికవర్గానికి చెందిన మాజీ ఐఏఎస్‌లు పార్టీలో వివిధ శాఖలలో పని చేసేవారు మెజారిటీగా ఉన్నారన్నారు. రాష్ట్ర జనాభాలో అధిక జనాభా మాలలు ఉన్నారని పార్టీ గుర్తించాలన్నారు. వర్గీకరణను వ్యతిరేకించే వారిలో రాజ్యాంగ హక్కులను కాపాడేవారు ప్రధానంగా ఉన్నారని బీజేపీ గుర్తించి అన్నదమ్ములుగా జీవిస్తున్న మాల మాదిగల మధ్య వైరాన్ని దూరాన్ని పెంచొద్దని విజ్ఞప్తి చేసి వినతిపత్రం ఇచ్చామన్నారు. మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్,గుంటూరు జిల్లా యువజన అధ్యక్షులు భాగ్యారాజు,జిల్లా యువజన అధ్యక్షులు ఆనంద్, కృపా ఉన్నారు.

కనిగిరి అభివృద్ధికి కృషి చేస్తా

- వైసీపీ ఇన్‌చార్జి దద్దాల

విశాలాంధ్ర-కనిగిరి : మాజీ కేంద్రమంత్రి పులి వెంకటరెడ్డి కుమారుడు పులి రాధాకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ కలిశారు. జగనన్న ఆశయాలకు అనుగుణంగా కనిగిరి నియోజకవర్గంలో తిరిగి వైసీపీ జండా ఎగరేసేందుకు ప్రతి ఒక్కరూ వైసీపీ పార్టీకి అండగా నిలవాలని కోరారు. కనిగిరి అభివృద్ధి కోసం కృషి చేస్తానని సహకారం అందించాలని కోరారు. జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలకు కట్టుబడి పార్టీ నియమించిన అభ్యర్థికి సంపూర్ణంగా సహాయం సహకారం అందిస్తామని పులి రామ కృష్ణారెడ్డి తెలిపారు. ఇన్చార్జి దద్దాల వెంట కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరిరెడ్డి, వైసీపీ నాయకులు సిరిప గోవర్ధన్‌రెడ్డి, చింతం శ్రీనివాసులు, బత్తుల మాల్యాద్రి, అరుణోదర్, గొట్టిపళ్ల శ్రీనివాసులు, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డిలు పాల్గొన్నారు.

సుప్రీం తీర్పు జగన్ ప్రభుత్వానికి చెంపపెట్టు

- టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్ బాబు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసుల్లో ఒకటైన ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో జగన్‌రెడ్డి ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. అని ఎర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఏరిక్షన్ బాబు తెలిపారు. మంగళవారం మండలంలోని కొత్తూరు గ్రామంలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ముందస్తు బెయిల్ రద్దు చేయాలని ప్రభుత్వం వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. చంద్రబాబు నాయుడుని ఇబ్బంది పెట్టాలని చూస్తున్న ఈ జగన్ రెడ్డి ప్రభుత్వానికి సుప్రీంకోర్టు తీర్పు ఓ చెంపపెట్టు. అక్రమ కేసులు పెట్టి వాటిని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవాలని చూసున్నారు. జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా సరే రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడు వెంటే ఉన్నారు వైసీపీపై అసంతృప్తితో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు పార్టీని వీడుతున్నారు. పార్టీలో జగన్ తన ఆధిపత్యాన్ని కాపాడుకోవడానికి ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను పావులుగా వాడుకుంటున్నారు. తెలుగుదేశం- జనసేన ప్రభుత్వంలో మద్య ధరలను తగ్గించడంతో పాటు 18 ఏళ్లు నిండిన మహిళలకు 'మహాశక్తి' పథకం కింద 'ఆడబిడ్డ నిధి'గా నెలకు రూ. 1,500, దీపం పథకం కింద సంవత్సరానికి మూడు ఎంపీజీ సిలిండర్లు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున్‌రెడ్డి మాజీ మండల కన్వీనర్ అంబటి వీరారెడ్డి బట్టు సుధాకర్ రెడ్డి కొప్పుల వెంకటసుబ్బారెడ్డి, దేసు నాగేంద్రబాబు, షేక్ మంజూర్, జయప్రకాష్ నాయుడు, శ్రీనివాస యాదవ్, రాజేంద్ర, చంటి, శేషాద్రి ఈదర మల్లయ్య, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి టెన్నిస్ పోటీలకు గిద్దలూరి క్రీడాకారులు ఎంపిక

విశాలాంధ్ర-గిద్దలూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలలో బాల బాలికల విభాగాలలో గిద్దలూరు టెన్నిస్ క్రీడాకారుల ప్రతిభ 2023 సంవత్సరంలో యూత్ స్పోర్ట్స్ రిక్రియేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్‌లోని వివిధ జిల్లాలలో బాల, బాలికల విభాగాలకు సంబంధించి నిర్వహించిన రాష్ట్ర స్థాయి టెన్నిస్ పోటీలలో దాదాపు 1073 మంది టెన్నిస్ క్రీడాకారులు పాల్గొన్నారు. వారిలో అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించిన 50 మంది క్రీడాకారులను ఎంపికయ్యారు. వారిలో గిద్దలూ రుకు చెందిన 7 మంది క్రీడాకారులు భావనాదేవి, సనాకౌసర్, యశోదాదేవి, చంద్రమౌళి, నాగ్, సాహెల్, కుర్షిద్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గిద్దలూరు టెన్నిస్ కోర్టులో ఏర్పాటుచేసిన అభినందన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రకాశం జిల్లా లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జీకే మోహన్ రెడ్డి మాట్లాడుతూ టెన్నిస్ క్రీడాకా రులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి సోదర భావంతో టెన్నిస్ క్రీడలో మరింత ప్రతిభ ప్రదర్శించాలన్నారు. గిద్దలూరు లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ రంగారెడ్డి మాట్లాడుతూ టెన్నిస్ క్రీడలు శరీరానికి ఆరో గ్యాన్ని, మానసిక ఆనందాన్ని కలిగిస్తాయన్నారు.

రిక్రియేషన్ క్లబ్ కోశాధికారి త్రిమూర్తి రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు గిద్దలూరు కు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు ఈ కార్యక్రమంలో టెన్నిస్ కోచ్ మురళీ మోహన్ రెడ్డి, విశ్వభారతి స్కూల్ కరస్పాండెంట్ రంగస్వామి రెడ్డి,అసోసియేషన్ కార్యదర్శి రాఘవులు టెన్నిస్ అసోసియేషన్ సభ్యులు మరియు క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఈవోఎలు మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్‌ను రద్దు చేయాలని గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఈవో మెర్జ్ ఆపాలని అన్ని రకాల బకాయిలు చెల్లించాలని 30, 31 విజయవాడలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం వెలిగండ్ల మండల అభివృద్ధి అధికారి తాతపూడి సుకుమార్‌కి డిమాండ్స్ తో కూడిన వినతపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వెలుగు యానిమేటర్స్ ప్రధాన కార్యదర్శి మాచర్ల నాగలక్ష్మి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి గ్రామ సమైక్య సంఘాలకు ప్రభుత్వానికి మధ్యవర్తులుగా ఉంటూ చాలీచాలని వేతనాలతో పనులు చేస్తున్నామన్నారు. సంఘాలను విడగొట్టడం కలపటం లాంటి పనులు సేర్ఫ్ అధికారులు చేశారని, మేర్జ చేయటం వలనఉపాధి దెబ్బతింటుందని వారన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా తొలగింపు జరుగుతున్నాయని రాజకీయ జోక్యాలు ఎక్కువయ్యాయని, 15 సంఘాలలోపు ఉన్న ఈవోల వేతనాలు చెల్లించలేదని, డిమాండ్స్ మీద సానుకూలంగా పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు. సీనియర్ అసి స్టెంట్ కాజా, కాకర్ల జయలక్ష్మి, రాయల నాగేశ్వరి, సుస్మిత,రాయల మాధవి పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలపై అవగాహన

విశాలాంధ్ర-బేస్తవారిపేట : జిల్లా సెబ్ అడిషనల్ ఎస్పీ ఆదేశాల మేరకు సబ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ యుక్త వయసులో విద్యార్థులు మద్యం, గుట్కా, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తెచ్చేలా ఉండాలన్నారు. ప్రధానోపాధ్యాయులు శర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

500 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

విశాలాంధ్ర - నిజాంపట్నం : నాటు సారా తయారీకి ఉపయోగించే బెల్లపు ఊటను ధ్వంసం చేశామని నగరం సెబ్ సీఐ అర్‌యువిఎస్ ప్రసాద్ తెలిపారు.మంగళవారం అయన మాట్లాడుతూ నగరం సెబ్ స్టేషన్ పరిధిలోని నిజాంపట్నం మండలంలోని దింది అదవల గ్రామం సమీపంలోని రొయ్యల హేచరీస్‌కి దగ్గరలోగల మడ అడవుల ప్రాంతంలో దాడులు నిర్వహించి సుమారు 500 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామని చెప్పారు.నగరం సెబ్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా నాటు సారా తయారు చేసిన, అమ్మకాలు జరిపిన వారి పై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ దాడిలో సెబ్ ఎస్ఐ ఏ.శేషమ్మ,సెబ్ సిబ్బంది శివకృష్ణ, సుందరయ్య పాల్గొన్నారు.

అహింసవాద మార్గం ఉత్తమం : కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : అహింసావాద మార్గంలో ఏదైనా సాధించుకోగలమని చాటి చెప్పిన గొప్ప వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఏర్పాటు చేసిన గాంధీజీ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్‌లు పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. స్వేచ్ఛ వాయువులతో జాతి అభివృద్ధి చెందాలని మహాత్మా గాంధీ చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు మననం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం అహింసా మార్గంలో ఆయన చేపట్టిన ఉద్యమాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. స్వాతంత్ర్యం కొరకు ప్రజలందరినీ చైతన్య పరచడంలో ఆయన చేసిన కృషిని కొనియాడారు. సమాజ హితం కోరుతూ ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి పి. వెంకటరమణ, ఆర్‌డిఓ జి. రవీందర్, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, కలెక్టరేట్ ఏవో కె. గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు కదిరిబాబురావు కళాశాల విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని కదిరిబాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఇటీవల ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలలో నియోజకవర్గస్థాయిలో విశేషప్రతిభ కనబరచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల కనిగిరి నియోజకవర్గస్థాయిలో జరిగిన పోటీలలో మహిళల షటిల్ బ్యాడ్మింటన్ క్రీడలలో కళాశాలకు చెందిన కె.కృప, ఎ.వెన్నెల అను విద్యార్థులు రాణించి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మంగళవారం కనిగిరిలో జరిగిన బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ విజేతలకు బహుమతులు అందజేసి విద్యార్థులను అభినందించారు. నియోజకవర్గస్థాయిలో రాణించి కళాశాలకు గుర్తింపు తీసుకు వచ్చిన విద్యార్థులు కె.కృప, ఎ.వెన్నెలను విద్యాసంస్థల వ్యవస్థాపకులు, మాజీఎమ్మెల్యే కదిరిబాబురావు, చైర్మన్ కె.వి.ప్రకాశరావు, సెక్రటరీ కరస్పాండెంట్ కదిరిపార్థసారథి, డీన్స్ డాక్టర్ యన్. త్రిమూర్తులు, డాక్టర్ పి. వీరన్నగౌడ్, సిబ్బంది అభినందించారు.

అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

విశాలాంధ్ర - వేటపాలెం : మండల పరిధిలోని చల్లారెడ్డిపాలెం పరిధిలోని సచివాల యం1,2,రైతు భరోసా కేంద్రాలను, సిసి సిమెంట్ రోడ్లను చల్లారెడ్డిపాలెంలోని పలు అభివృద్ధి పనులలో భాగంగా 5.60 కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలను చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, చీరాల వైయస్సార్సీపి ఇన్చార్జ్ వెంకటేష్ చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు చేశారు. అక్కయ్యపాలెం గ్రామ ప్రజలకు 18 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బలరామకృష్ణమూర్తి మాట్లాడుతూ అక్కయ్యపాలెం గ్రామ పంచాయితీ పరిధిలో 5,60,00,000ల నిధులతో అభివృద్ధి చేశామని, అభివృద్ధి పథంలో జగనన్న ప్రభుత్వం అభివృద్ధి చేసేందుకు ముందుంటుందని, వచ్చే ఎన్నికల్లో వైయస్సార్సిపి పార్టీకి కరణం వెంకటేష్ పోటీ చేస్తున్నాడని మనమందరం కలిసి వెంకటేష్‌ని గెలిపించుకుందామన్నారు. ఎమ్మార్వో అశోక్ వర్ధన్, ఎంపీడీవో నేతాజీ, ఏ.వో కాశీ విశ్వనాథ్, చల్లారెడ్డి పాలెం పంచాయితీ కార్యదర్శి కొమ్మనబోయిన శివలీల, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, పార్టీ అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, సర్పంచ్ కందేటి రమణ, ఆర్‌బికే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, జెసిఎస్ మండల ఇంచార్జ్ లేళ్ల శ్రీధర్, గమిని వెంకట్రావు, ఆతిన వెంకట్రావు, పులి సోమయ్య, బొంత గోర్ల కోటేశ్వరరావు, గద్దం పోలీసు, పులి వెంకటేశ్వర్లు, కట్ట గంగయ్య, జంగిల్ రామారావు, ఆవుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

→ నేటి నుంచి ఆడుదాం-ఆంధ్రా ←

జిల్లా స్థాయి పోటీలు ప్రారంభం

- కలెక్టర్ పి.రంజిత్ బాషా

విశాలాంధ్ర - బాపట్ల : ఆడుదాం ఆంధ్ర జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఈనెల 31వ తేదీ నుంచి ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. జిల్లా స్థాయి క్రీడా పోటీలు సమర్థంగా నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించాలన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, షటిల్, ఖోఖో క్రీడలు నిర్వహణకు బాపట్లలోని మున్సిపల్ హై స్కూల్ జూనియర్ కళాశాలలో క్రీడా మైదానాలను సిద్ధం చేయాలన్నారు. జిల్లాస్థాయి క్రీడలకు 60 టీమ్‌లు బాపట్లకు వస్తాయన్నారు. 684 మంది క్రీడాకారులు హాజరుకానున్నారని వివరించారు. క్రీడాకారులకు ముఖ్యంగా వసతి, భోజన సౌకర్యాలు కల్పించాలన్నారు. బాలురు, బాలికలకు వేర్వేగా వసతి ఉండాలన్నారు. క్రీడాకారులకు అసౌకర్యం కలగకుండా అధికారులు ముందస్తు ప్రణాళికల రూపొందించుకోవాలన్నారు. మండల స్థాయిలో 250 జట్లకు క్రీడలు జరిగాయన్నారు. సచివాలయాలు, మండల, నియోజకవర్గస్థాయిలో నిర్వహించిన పోటీలలో విజేతలైన వారు జిల్లా స్థాయికి ఎంపిక య్యారన్నారు. క్రీడాకారులకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు ఏర్పడకుండా ముందస్తు ప్రణాళికతో అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకట రమణ, ఆర్‌డిఓ జి.రవీందర్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ కె.పాల్ కుమార్, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ ఆర్వి శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో కె.గోపికృష్ణ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సీపీఐ అవిశ్రాంత పోరాటం

- బాపట్ల జిల్లా సీపీఐ కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర-కొల్లూరు: ప్రజా సమస్యలపై అవిశ్రాంత పోరాటం సలుపుతున్న భారత కమ్యునిస్టు పార్టీ (సీపీఐ) నిరంతర మనుగడకు ప్రజా సహకరం ఉంటే వారి తరుపున భవిష్యత్తులో మరిన్నో పోరాటాలు చేయడం ద్వారా ప్రజా పక్షాన నిలవడానికి అవకాశాలు మెరుగు పడతాయని బాపట్ల జిల్లా సీపీఐ కార్యదర్శి తన్నీరు సింగరకొండ అన్నారు. మంగళవారం కొల్లూరులో నిర్వహించిన సీపీఐ సభ్యత్వ నమోదు, విశాలాంధ్ర పత్రిక చందాదారుల చేర్పు, నిధి వసూళ్ల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక కార్యక్రమాలతో ప్రజలకు తీరని ద్రోహం తలపెడుతున్న తరుణంలో సీపీఐ ప్రజల తరపున నిలబడి ఎన్నో పోరాటాల ద్వారా ప్రజలకు న్యాయం జరిగేందుకు ముందు వరుసలో ఉంటుందన్నారు. ప్రజల కోసం పోరాడుతున్న సీపీఐ మనుగడను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపైన ఉందని అన్నారు. మతతత్వ బీజేపీ పార్టీని గద్దె దింపి కార్మికులు, వ్యవసాయ కూలీలు, బడుగు, బలహీన వర్గాల వారికి న్యాయం చేసేందుకు సీపీఐ అవిశ్రాతం పోరాటం చేస్తుందన్నారు. అరాచక బీజేపీని గద్దె దింపి ప్రజలకు సరైన న్యాయం జరగాలంటే ఇండి యా కూటమితోనే సాధ్యపడు తుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రజలందరూ ఏకతా టిపైకి వచ్చి ఇండియా కూటమితో కలసి నడవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు బావిరెడ్డి ప్రభకరరావు, సీనియర్ సీపీఐ నాయకులు ఘంట రాంబాబు, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు నంబూరి సత్యం పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

- రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు లక్ష్యం

- నారా భువనేశ్వరి

విశాలాంధ్ర - యద్దనపూడి : ఆపదలో ఉన్న ప్రతి ఒక్క టీడీపీ కుటుంబ సభ్యులను ఆదుకుంటామని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసిన సందర్భంలో మనోవేదన చెంది గుండెపోటుతో మృతి చెందిన టెక్కం నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను మంగళవారం యద్దనపూడిలో భువనేశ్వరి పరామర్శించారు. భువనేశ్వరికి పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, టిడిపి నాయకులు కనపర్తి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. నాగేశ్వరరావు కుటుంబ సభ్యులకు రూ.3 లక్షల చెక్కును అందజేశారు. చంద్రబాబు జైల్లో ఉన్న సమయంలో మనోవేదన చెంది మృతి చెందిన కుటుంబాలను నిజం గెలవాలి అనే కార్యక్రమం ద్వారా భువనేశ్వరి కుటుంబాలను పరామర్శిస్తున్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలను అంధకారంలోకి నెట్టివేశాడని ఆరోపించారు. రాష్ట్రం బాగుపడాలనే ఉద్దేశంతో చంద్రబాబు నాయుడుతో పాటు కుటుంబ సభ్యులందరం ప్రజల మధ్యకు వచ్చామన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం చంద్రబాబు పడుతున్న కష్టానికి ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలని కోరారు. సొంత చెల్లికి న్యాయం చేయలేని వారు రాష్ట్ర ప్రజలకు ఏం న్యాయం చేస్తాడని భువనేశ్వరి ప్రశ్నించారు. స్థానికంగా ఉన్న మహిళలతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో నల్లపునేని రంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ కనపర్తి జగదీశ్వరి రాయపాటి సీతయ్య, గుదే తారక రామారావు, కొరటాల వంశీకృష్ణ, కోయ సతీష్, కర్లపూడి నారాయణ స్వామి, వజ్జా సుబ్బరామయ్య, సింగు చంద్రశేఖర్, సూరిశెట్టి శ్రీనివాస్, షేక్ బాజీ, కొండల నాయుడు, ఎస్. సతీష్, ఈరపనేని వాసు, బోయపాటి సాంబశివ రావు, రాము, ఈదల అనిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భువనేశ్వరిని కలిసిన వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల : నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి జిల్లాలోని రేపల్లె నియోజకవర్గం చెరుకుపల్లి మంగళవారం పరామర్శకు వచ్చారు. ఈ నేపథ్యంలో బాపట్ల టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ భువనేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. జమ్ములపాలెం కార్యకర్తలు స్వాగతం పలికారు.

డాక్టర్ కేవీఎస్ సాయి ప్రసాద్‌కు అభినందనలు

విశాలాంధ్ర-మంగళగిరి : ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ఆధ్వర్యంలో ఇటీవల కేరళలో బాల్య అభివృద్ధి కోసం సంరక్షణ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు జరిగాయి. పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కేవీఎస్ సాయిప్రసాద్ శిక్షణ తరగతులు బోధించారు.